

# ప్రగతి పతాకగా మహబూబ్ నగర్

2

ఎంపీ డీకే అరుణ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 26 | ఆగస్టు | 2026 | పేజీలు: 08




# నషాకు నో.. జీవితానికి ఎస్...!

## యువత భవిష్యత్తును డ్రగ్స్‌కు బలి చేయొద్దు.....!

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

## నిజామాబాద్‌లో భారీ యాంటీ డ్రగ్ అవగాహన



**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి:** మాదక ద్రవ్యాల మహమ్మారిని సమాజం నుంచి తరిమికొట్టేందుకు యువత ముందుండాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపు నిచ్చారు. డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనం కాకుండా ప్రతి కుటుంబం, విద్యాసంస్థ, పోలీసు యంత్రాంగం, ప్రజలు సమన్వయంతో కదలాల్సిన అవసరం ఉందన్నారు. యువత శక్తి, ప్రతిభ, కలలను మాదకద్రవ్యాలకు బలి చేయొద్దని స్పష్టం చేశారు. మంగళవారం నిజామాబాద్ లోని భూమారెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

**డ్రగ్స్‌పై ఉక్కుపాదం..**
**అవగాహనతోనే అడ్డుకట్ట**

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నశాముక్త భారత్ అభియాన్' ప్రజా ఉద్యమంగా మారుతోందని గవర్నర్ అన్నారు. మాదకద్రవ్యాలపై కఠినమైన చట్టపరమైన చర్యలతో పాటు యువతలో అవగాహన, ఆత్మవిశ్వాసం, చైతన్యం పెంచడం అత్యంత అవసరమన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈగల్ కార్యక్రమం, పోలీసుశాఖ చేస్తున్న చర్యలను గవర్నర్ అభినందించారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలు, ప్రహరీ క్లబ్‌ల ఏర్పాటు ద్వారా విద్యార్థులను ..మిగతా 2లో



# వృక్ష సంపదతోనే మానవ మనుగడ

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని, నాటిన ప్రతి మొక్కను రక్షించాలాని, ఇందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపు నిచ్చారు. ప్రతి ఇంటా మొక్కలు నాటి పెంచడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆమె అన్నారు. వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ..మిగతా 2లో

# భూమొకరిది పట్టామరొకరికి

## అక్రమాలకు అడ్డాగా భూ భారతి

## అక్రమార్కులకు కేంద్రంగా మమడ తహసీల్

## మమడ తహసీల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం

## ప్రభుత్వ భూముల పట్టాల మార్పిడిపై అనుమానాలు

## ఉన్నతాధికారుల సమగ్ర విచారణకు డిమాండ్



**మమడ, అక్షిత న్యూస్:** అక్రమార్కులకు అడ్డాగా భూ భారతి మారింది. రెవిన్యూ రికార్డులు.. భూ భారతి ఆన్ లైన్ ప్రక్రియ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి చేరిపోయింది. ఇక వారి ఇష్టా రాజ్యాంగా మారింది. పట్టాల మార్పిడికి తహసీల్దార్ ప్రమేయంతోనే ప్రైవేట్ ..మిగతా 2లో

## ప్రగతి పతాకగా మహబూబ్ నగర్

### ఎంపీ డీకే అరుణ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కోడూరు నుంచి కోయిల్‌కొండ వరకు సిఆర్‌ఐటి నిధులు రూ.22 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. ఈ రహదారి పూర్తయితే పలు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడి, గ్రామాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం కానుంది. అనంతరం ఓబ్లాయిపల్లి గ్రామంలో నిధులు రూ.30 లక్షలతో నిర్మించనున్న ఫుడ్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదుపరి పోతన్‌పల్లి గ్రామంలో నిధులు 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, 12 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడబోమని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, నాయకులు సుధాకర్ రెడ్డి, సర్పంచులు మాధవ రెడ్డి, రఘు నాయక్, కృష్ణయ్య, నాయకులు మల్లు అనిల్ రెడ్డి, పాండు, ఫత్తేపూర్ భాస్కర్ , అనిల్ రెడ్డి, శ్రీనివాసులు, రఘునాథ్, ఖాజా, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, అహ్మద్, శేఖర్ రెడ్డి,ఇలియాజ్ , ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృక్ష సంపదతోనే మానవ మనుగడ



**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిత,గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి, వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వన మహోత్సవ కార్యక్రమం కొంత ఆలస్యమైందన్నారు. ఒక్క రోజులోనే 10 శాతం మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. సకాలంలో వర్షాలు కురవకపోవడానికి సరైన వృక్ష సంపద లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణమని మంత్రి పేర్కొన్నారు. వృక్షాలు మానవ మనుగడకు ఎంతో దోహదపడతాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చెట్లు అత్యంత అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి సంరక్షించాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగాలని సూచించారు. పుట్టినరోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని మంత్రి కోరారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. చెట్లను నరకకుండా కాపాడాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఇప్పటివరకు సుమారు 13 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నషాకు నో.. జీవితానికి ఎస్...!

**మొదటి పేజీ తరువాయి...**

అప్రమత్తం చేయడం మంచి ప్రయత్నమన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో మాదక, హానికర పదార్థాల లభ్యతను పూర్తిగా నియంత్రించడంతో పాటు డ్రగ్స్‌కు బానిసైన వారికి చికిత్స, కౌన్సెలింగ్, పునరావాస సేవలను మరింత విస్తరించాలని సూచించారు.

**యువతే దేశానికి బలం**

"యువతలోని శక్తి, ప్రతిభ, కలలే దేశానికి అతిపెద్ద సంపద. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాలకు బలి చేయొద్దు" అని గవర్నర్ స్పష్టం చేశారు. స్వామి వివేకానంద సందేశమైన "లేచి నిలబడండి.. మేల్కొనండి.. లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి" అనే స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆసక్తి, క్షణిక ఆకర్షణకు లోనై యువత తప్పుదారి పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి యువకుడు విచక్షణ, ఆత్మనియంత్రణను జీవితానికి మార్గదర్శకంగా చేసుకోవాలని సూచించారు. మిత్రుల్లో ఎవరైనా నశా వైపు వెళ్తున్నట్లు గుర్తిస్తే వారిని ఒంటరిగా వదిలేయకుండా సరైన మార్గంలోకి తీసుకురావాలని అన్నారు.

**'నశాకు నో.. జీవితానికి ఎస్'**

అనే నినాదం కేవలం కార్యక్రమానికే పరిమితం కాకుండా ప్రతి యువకుడి జీవిత సంకల్పంగా మారాలని ఆకాంక్షించారు.

**తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి**

పిల్లలతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం మాట్లాడాలని, ప్రేమ, నమ్మకం, ఆప్యా



యతతో వ్యవహరించాలని గవర్నర్ సూచించారు. యువత, కుటుంబాలు, విద్యాసంస్థలు, స్థానిక సమాజం కలసికట్టుగా పనిచేస్తే డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలను సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు.

తెలంగాణలోనశాముక్త భారత్ జన ఆందోళన్'లో భాగంగా జూన్ 19న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యుల సమక్షంలో విద్యార్థులతో నశాముక్త జీవితం కోసం ప్రతిజ్ఞ చేయించిన విషయాన్ని గుర్తుచేశారు.

**నశాముక్త నిజామాబాద్ దిశగా అడుగులు**

నిజామాబాద్ గొప్ప చరిత్ర, సంస్కృతి, సాహిత్య వారసత్వానికి ప్రతీక అని గవర్నర్ అన్నారు. వ్యవసాయం, విద్య, పరిశ్రమలు, సమగ్ర అభివృద్ధిలో నిజామాబాద్ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ప్రతి పాఠశాల సురక్షితంగా.. ప్రతి యువత చైతన్యవంతంగా.. ప్రతి కుటుంబం నశా దుష్ప్రభావాల నుంచి రక్షితంగా ఉండేలా సమాజం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన యువతే బలమైన సమాజానికి పునాది అని, బలమైన సమాజమే వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గమని పేర్కొన్నారు.

**"నషాతో సర్వనాశనమే" : ఎంపీ ధర్మపురి అరవింద్**

ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ "నషాతో సర్వనాశనమే" అని స్పష్టం చేశారు. యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**లక్ష సంతకాలతో యాంటీ డ్రగ్ సందేశం**

అంతకుముందు గవర్నర్ లక్ష మంది సంతకాలు చేసిన యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ ఫ్లెక్సీని ఆవిష్కరించారు. విద్యార్థులు, యువతతో నశాముక్త ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు గవర్నర్ మెమెంటోలు అందించి అభినందించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు హాజరయ్యారు.

కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, నగర మేయర్ ఉమారాణి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పి. రాకేష్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# భూమొకరిది పట్టామరొకరికి

**మొదటి పేజీ తరువాయి...**

వ్యక్తులు ఎంచక్కా చేసేస్తున్నారు. ఈ కథ వెనుక చక్రం తిప్పుతున్న ఆ జిల్లా నాయకుడు ఎవరు. ?

తహసీల్దార్ ఇంత ధైర్యంగా ఈ అక్రమాలకు పాల్పడుతున్నాడంటే ఖచ్చితంగా ఈ అధికారికి వెనుకు ఏదో పెద్ద స్థాయిలో ఉన్న నాయకుడే పొద్బలం తోనే జరుగుతున్నట్లు సమాచారం. ఆ నాయకుడు గతంలో ఉన్న తహసీల్దార్ ని అక్రమ పట్టాల చేశారన్న ఆరోపణలతో కేసులు పేరిట తన రాజకీయ బలంతో చాలా ఇబ్బందులకు గురిచేసినట్లు సమాచారం. ట్రాన్ఫర్ చేయించి తనకు సన్నిహిత సంబంధాలు ఉన్న ఈ అధికారిని ప్రత్యేకంగా తహసీల్దార్ గా పోస్టింగ్ ఇప్పించుకొని ఈ అలాంటి అక్రమాలకు వత్తాసు పలుకుతూ, తన అనుచరగణంతో ఇలాంటి ఒక ప్రవేట్ వ్యక్తులచే కార్యాలయాన్నీ శాసిస్తున్నట్లు వినికిడి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి విధానాన్ని కొందరు అక్రమార్కులు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలు నిర్మల్ జిల్లా మమడ మండలంలో కలకలం రేపుతున్నాయి. తహసీల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం పెరిగిందని, వివిధ రెవెన్యూ సేవలకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి.

సాదా బైనామా, డీఎస్ పెండింగ్, రిజిస్ట్రేషన్, పెండింగ్ విరసత్, ఆధార్ సీడింగ్, ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ తదితర అంశాల్లో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తులు తహసీల్దార్ పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని కొందరు బాధితులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

**మూడు ఎకరాల భూమిపై వివాదం**

మమడ మండలంలోని తాంద్ర శివారులో సర్వే నంబర్ 113/2లో ఉన్న సుమారు 3 ఎకరాల భూమి విషయంలో తాజాగా వివాదం తెరపైకి వచ్చింది. ఈ భూమి కుడుకల పోశెట్టి తండ్రి గంగారాం పేరుతో ఉన్న అసైన్డ్/లావుని పట్టా భూమిగా పేర్కొంటున్నారు.

పట్టాదారు మరణించినట్లు చూపిస్తూ మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం ఆధారంగా భూమిని వారసత్వంగా మార్చేందుకు ప్రయత్నం జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి.

**మరణ ధ్రువీకరణ పత్రంపై అనుమానాలు**

పోశెట్టి 16 ఏప్రిల్ 2000న మరణించినట్లు చూపించే ధ్రువీకరణ పత్రం డీఆర్ నంబర్ 158తో 20 ఏప్రిల్ 2000న జారీ అయినట్లు పత్రాల్లో ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ ధ్రువీకరణ పత్రం జారీ విధానం, అప్పటి అధికార పరిధి తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

అదేవిధంగా 12 ఏప్రిల్ 2025న జారీ అయినట్లు పేర్కొంటున్న కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రంలో కైరి సుజాతను పోశెట్టి కుటుంబ సభ్యురాలిగా చూపించడంపైనా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పోశెట్టికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని స్థానికులు చెబుతున్న నేపథ్యంలో ఈ ధ్రువీకరణ ఎలా జారీ అయిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**పెండింగ్ విరసత్ దరఖాస్తుపై ప్రశ్నలు**

భూ భారతి వ్యవస్థలో పెండింగ్ విరసత్ కింద పట్టా మార్పిడికి దరఖాస్తు నంబర్ 2500721758 ద్వారా ప్రక్రియ చేపట్టినట్లు సమాచారం. దీనికి మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలను ఆధారంగా ఉపయోగించినట్లు తెలుస్తోంది. అయితే అసలు పట్టాదారు కుటుంబ సభ్యులకు సమాచారం లేకుండా ఈ ప్రక్రియ ఎలా ముందుకు వెళ్లిందనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

**విచారణలో విరుద్ధ సమాధానాలా?**

ఈ వ్యవహారంపై గ్రామస్థాయిలో విచారణ సమయంలో సంబంధిత వ్యక్తులు ఇచ్చిన సమాధానాల్లో పొంతన లేదని ఆరోపణలు ఉన్నాయి.




అనంతరం గ్రామంలో పోశెట్టి కుటుంబ సభ్యులు, ఇతర స్థానికులను విచారించగా ఆయనకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని, కైరి సుజాతతో ఎలాంటి కుటుంబ సంబంధం లేదని వారు వెల్లడించినట్లు సమాచారం.

విచారణ నివేదికలో వాస్తవాలను నమోదు చేయాలని సంబంధిత అధికారి పట్టుబట్టినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై అధికారిక విచారణ జరిగితే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**అసలు సమస్య ఎక్కడ?**

ఒకవైపు భూ భారతి ద్వారా భూ సమస్యలను వేగంగా పరిష్కరించాలనే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, మరోవైపు ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం, పత్రాల పరిశీలనలో లోపాలు, అనుమానాస్పద ధ్రువీకరణ పత్రాలు వంటి ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది.తహసీల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులు ఫైళ్ల కదలికను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలపైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

**సమగ్ర విచారణకు డిమాండ్**

సర్వే నంబర్ 113/2 భూమికి సంబంధించిన మొత్తం రెవెన్యూ రికార్డులు, పాత పట్టాదారు పాస్‌బుక్ వివరాలు, 2018 భూ ప్రక్షాళన రికార్డులు, మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, భూ భారతి దరఖాస్తు, విచారణ నివేదికలను పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అలాగే తహసీల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయంపై ప్రత్యేకంగా విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణకు వన మహోత్సవం దోహదం

### మొక్కలు నాటడమే కాదు, వాటి సంరక్షణకూ ప్రాధాన్యం ఇవ్వాలి

### ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

### అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** మంగళవారం సారంగాపూర్ మండలంలోని ఆడెల్లి పోచమ్మ హరితవనంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా భారీ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ అపర్ణ, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని అన్నారు. మనమంతా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవనం కొనసాగించాలంటే తప్పనిసరిగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, నాటిన మొక్కలను సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని చెప్పారు. మొక్కలు నాటడం వల్ల పచ్చదనం పెంపొందించడమే కాకుండా, ప్రకృతితో బంధాన్ని పెంచుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. మొక్కలు నాటడానికి కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ఒక యజ్ఞంలా చేపట్టి భావితరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలన్నారు.

**ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి**
**జిల్లా ఎస్పీ జానకి షర్మిల**

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్ననాటి నుండే పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. మనం నాటిన మొక్కలు తరతరాలకు ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. విరివిగా మొక్కలు నాటడం వల్ల కాలుష్యాన్ని కూడా తగ్గించిన వారమవుతామని తెలిపారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడితేనే మానవాళికి మనుగడ ఉంటుందని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కంకణ బదులు కావాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు మహిళా సంఘాలు భాగస్వామ్యం కావాలని చెప్పారు.

**అటవీ విస్తీర్ణ లక్ష్యం పెంచేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందివ్వాలి**
**చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ అపర్ణ**

అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని సిసిఎఫ్ బాసర సర్కిల్ అపర్ణ తెలిపారు. భౌగోళికంగా అటవీ ప్రాంతం 33



శాతం ఉండాలని, అప్పుడే పర్యావరణ సమతుల్యత ఉంటుందని అన్నారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంచేందుకు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని రక్షించాలని కోరారు. పిల్లల పుట్టినరోజులు, వివాహ దినోత్సవాలు, తదితర శుభకార్యాల సందర్భంగా అతిధులకు మొక్కలు బహుమతులుగా ఇవ్వాలన్నారు. జిల్లాలో ఇప్పటికే వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతుందని తెలిపారు.

సింగిల్ యూసేజి ప్లాస్టిక్ ను వాడకుండా ఉండి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని వివరించారు.

కళాజాత బృందాలు పర్యావరణ పరిరక్షణ, చెట్లు పెంచడం వల్ల కలిగే లాభాలను సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా వివరించారు.

అనంతరం అధికారులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు కలిసి భారీగా మొక్కలను నాటారు.

ఈ వనమహోత్సవం కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఎస్పీ శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, ఎంపిఓ అజీజ్ ఖాన్, సర్పంచ్ లు కూనేరు భూమన్న, దండు సాయన్న, స్థానిక ప్రజలు, విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వల్లభాపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచి సుమతమ్మ మైపాల్ రెడ్డి అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింగాల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్, మండల తాసిల్దార్ బి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి స్మార్ట్ కార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇట్టి స్మాట్ కార్డు జాగ్రత్తగా ఉంచుకోవాలని. ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి హాయంలో స్మార్ట్ కార్డుల పంపిణీ సంతోషకరమన్నారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడకుండా ఈ యొక్క స్మార్ట్ రేషన్ కార్డు ఎంత ఉపయోగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి ఉచిత కరెంటు.500 కే సిలిండర్. రైతులకు రెండు లక్షల





అరుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టిందని అన్నారు. గ్రామాలలో ఇల్లు లేకుండా ఉన్న ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఆశాలతో సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అహర్నిసులకు కృషి చేస్తున్నారని అన్నారు. మన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రతి గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామంలో విద్యుత్ విద్యుత్ సమస్య వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి ఆనుకొని ఉన్నటువంటి పౌల్ట్రీ ఫార్మ్ ద్వారా మురుగు నీరు చేరి దుర్వాసన వెదజల్లుతూ మూగజీవులు అట్టి నీరు తాగి అనారోగ్యాలకు గురవుతున్నాయని అన్నారు. ఇట్టి విషయంపై తాసిల్దార్ బి. వెంకటేష్ కు వినతి పత్రం గ్రామ సర్పంచ్ సుమతమ్మ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు అనంతరం హరితహారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమతమ్మ మహిపాల్ రెడ్డి , ఉప సర్పంచ్ కోడెల బాలస్వామి,తాసిల్దార్ బి వెంకటేష్. ఆర్ ఐ అనిల్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్. మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండలరావు. మాజీ ఎంపీటీసీ సుధీర్ గౌడ్. సీతారామారావు. ధర్మారెడ్డి లింగస్వామి మాజీ సర్పంచి స్వామి జిపిఓ జంగయ్య , మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఆకుల భగవంతు, వీరారావు. డీలర్ తిరుపతయ్య. డీలర్ ఏక్ బాల్. శ్రీనివాసులు. పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా లక్ష్మెందర్

### సంపత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మండల అధ్యక్షుడు



**అలంపూర్, అక్షిత న్యూస్, ఆగస్టు 25:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన లక్ష్మెందర్, ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. లక్ష్మెందర్, డాక్టర్ సంపత్ కుమార్‌ను శాలువాతో సత్కరించి, తనకు మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ మాట్లాడుతూ, మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన నాయకత్వం చురుకుగా పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని లక్ష్మెందర్‌కు సూచించారు. అలంపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నూతన మండల అధ్యక్షుడు లక్ష్మెందర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు సమష్టిగా ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు అడ్డాకుల రాము, అలంపూర్ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వనమహోత్సవం..

### కమ్యూనిటీ మొక్కలు నాటిన సర్పంచ్ కునూరు సాయి కుమార్ గౌడ్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** మండలంలోని బోగారం గ్రామంలో వనమహోత్సవం సందర్భంగా కమ్యూనిటీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కూనూరు సాయి కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో అవసరమని సర్పంచ్ సాయికుమార్ గౌడ్ అన్నారు. నాటిన మొక్కలను సంరక్షించి వాటి ఎదుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు సభ్యురాలు నేరటి మానస సురేష్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ గాదె విమలమ్మ, బోగారం లైన్మెన్ కూనూరు మహేష్ గౌడ్, మేడి కృష్ణ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

## ఇల్లందు మాంటిస్సోరి హై స్కూల్‌లో ఓణం వేడుకలు




**ఇల్లందు /అక్షిత న్యూస్:** ఇల్లందు లోని మాంటిస్సోరి హై స్కూల్ లో ఓణం వేడుకలను ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా నిర్వహించారు. కేరళ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఓణం పండుగను పురస్కరించుకుని పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ వేడుకల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంప్రదాయ దుస్తులతో అందరూ పాల్గొనడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఐక్యత, సోదరభావం, ఆనందం మరియు సాంస్కృతిక వైవిధ్యాన్ని చాటుతూ జరిగిన ఈ ఓణం వేడుక.

## రాంపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**లింగాల తాసిల్దార్ బి వెంకటేష్**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్**

**గ్రామ సర్పంచ్ అతినారపు శివకుమార్**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచి అతినారపు శివకుమార్ అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింగాల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్, మండల తాసిల్దార్ బి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి స్మార్ట్ కార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇట్టి స్పాట్ కార్డు జాగ్రత్తగా ఉంచుకోవాలని. ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి హాయంలో స్మార్ట్ కార్డుల పంపిణీ సంతోషకరమన్నారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడకుండా ఈ యొక్క స్మార్ట్ రేషన్ కార్డు ఎంత ఉపయోగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి ఉచిత కరెంటు. 500 కే సిలిండర్. రైతులకు రెండు లక్షల అరుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టిందని అన్నారు. గ్రామాలలో ఇల్లు లేకుండా ఉన్న ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఆశాలతో సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అహర్నిసులకు కృషి చేస్తున్నారని అన్నారు. మన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రతి గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు.. . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అతిదారపు శివకుమార్, ఉప సర్పంచ్ కృష్ణయ్య,,తాసిల్దార్ బి వెంకటేష్. ఎం ఆర్ ఐ ఇందిరా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్. మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండలరావు. మాజీ ఎంపీటీసీ సుధీర్ గౌడ్. పంచాయతీ కార్యదర్శి పాండు నాయక్. జూనియర్ అసిస్టెంట్ విజయ. వాడి నెంబర్ ఈశ్వరమ్మ. వి బి కే వెంకటేష్. జి సత్యనారాయణ, శ్రీనివాస్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వన మహోత్సవం ప్రారంభం



**నడిగూడెం, అక్షిత న్యూస్:** మండలంలోని వల్లాపురం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వల్లాపురం శివారులో ఉన్న బాల కోటేశ్వర స్వామి దేవాలయం గుట్టపై గ్రామ సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చ తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ప్రతి ఒక్కరూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పోషణ బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు. వర్షాలు సరైన సమయంలో పడాలన్న, వాతావరణం సమతుల్యంగా ఉండాలన్న మొక్కలను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రణబోతు మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కోట చంద్రశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు దేవాలయ కమిటి చైర్మన్ పల్లా.మోహన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ తంగెళ్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట నూతన బస్‌స్టాండ్‌కు భూమి మార్పిడి

# ప్రక్రియ వేగవంతం చేయాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణానికి అవసరమైన భూమి మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్స్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

కాజీపేట సిగ్నల్ జంక్షన్ వద్ద దక్షిణ మధ్య రైల్వేకు చెందిన భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో సమాన భూ విలువ ప్రాతిపదికన మార్పిడి చేసేందుకు రైల్వే ప్రతిపాదించిన విషయాన్ని మంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు.

ఈ మేరకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి, రైల్వేతో ప్రతిపాదిత భూముల మార్పిడికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ప్రభుత్వ భూమి లభ్యత, అనుకూలతను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు.

కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణం పూర్తయితే కాజీపేటతో పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో భూమి మార్పిడి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్మాణ పనులకు మార్గం సుగమం చేయాలని కోరారు.

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రిని ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

## మండల్ కమీషన్ సిఫారసులు అమలు చేయరా

**వెనుకబడిన తరగతుల వారు ఓట్లకే పరిమితమా**



**వరంగల్, అక్షిత బ్యూరో:** దేశంలో 80 కోట్లకు పైగా ఉన్న వెనుకబడిన తరగతుల అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం మండల్ కమీషన్ సిఫారసులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయపడినారు. బిపి మండల్ 109వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ దేశంలోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం 40 సిఫారసులతో 1980లో మండల్ తన కమీషన్ రిపోర్ట్ ని కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తే కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా జాతీయ స్థాయిలో విద్యా ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు తప్ప ఏ ఒక్క సిఫారసుని అమలు చేయటానికి ఏ ప్రభుత్వం ముందుకు రాలేదని విమర్శించారు.జన గణనలో భాగంగా జాతి ఆదారిత గణన కూడా చేపట్టాలని నాలుగు దశాబ్దాల క్రితమే మండల్ తన నివేదికలో సిఫారసు చేసినా కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు కులగణన చేపట్టకుండా బలహీనవర్గాలకి అన్యాయం చేశాయని విమర్శించారు.మండల్ కమీషన్ సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వ విద్యా ఉద్యోగాలలో ఓబీసీలకు ఇచ్చిన 27 శాతం రిజర్వేషన్లని కూడా ప్రభుత్వాలు పూర్తిగా అమలు చేయడంలో వైఫల్యం చెందాయని అభిప్రాయపడినారు.హన్మకొండ జిల్లా అధికారులు అనుమతి ఇచ్చిన తర్వాత కాకతీయ విశ్వవిద్యాలయం క్రాస్ రోడ్ లో మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిరెడ్డి డాక్టర్ పుల్లా రమేష్ డాక్టర్ మంథని శంకర్ డాక్టర్ సదానందం డాక్టర్ కళ్యాణి డాక్టర్ హరికుమార్ డాక్టర్ రంజిత్ డాక్టర్ నవీన్ డాక్టర్ ఓ. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సభ రేపు

**కంచుపాడులో రోడ్డు పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన**



**అలంపూర్, ఆగస్టు 25, అక్షిత న్యూస్:** ప్రముఖ కమ్యూనిస్టు మేధావి, మృదు స్వభావి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సభను ఈ నెల 26న బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన స్వస్థలమైన జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం కంచుపాడు గ్రామంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) కంచుపాడు వద్ద రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే సురవరం సుధాకర్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన లైబ్రరీ, ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఐఏఎస్ శిక్షణ తరగతులు, క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ డా. మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డా. ఎస్.ఏ. సంపత్ కుమార్, అలంపూర్ ఎమ్మెల్యే కె. విజయుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, జోగులాంబ గద్వాల జిల్లా సీపీఐ కార్యదర్శి అంజనేయులు, కంచుపాడు సర్పంచ్ అడ్డకుల నాగలక్ష్మమ్మ తదితరులు విశిష్ట అతిథులుగా హాజరుకానున్నారు.

సభాధ్యక్షురాలిగా సురవరం విజయలక్ష్మి వ్యవహరించనున్నారు. సురవరం వెంకట్రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం (సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ ప్రోగ్రెస్--సీడీఎస్పీ), కంచుపాడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సేవలను స్మరించుకునే ఈ కార్యక్రమానికి ప్రజలు, అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలి

### పచ్చని పాఠశాలలే లక్ష్యంగా మొక్కల సంరక్షణ

### భవిష్యత్ తరాల కోసం విస్తృతంగా మొక్కలు నాటాలి



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** పెద్ద ముద్దునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం, విద్యార్థినితో కలిసి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పిలుపునిచ్చారు.

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముద్దునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ్యఅతిథిగా హాజరై అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, మాట్లాడుతూ...... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు, ఖాళీ ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంచాలని అన్నారు.

వృక్షాలు మనకు ఆక్సిజన్‌ను అందించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. వర్షపాతం పెరగడం, భూగర్భ జలాల పరిరక్షణ, నేల కోతను అరికట్టడం వంటి అనేక ప్రయోజనాలు చెట్ల వల్ల కలుగుతాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను భాగస్వాములను చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

జిల్లాలో వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అటవీ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో



పనిచేయాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే విధంగా బాధ్యతలు కేటాయించి, మొక్కల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను సూచించారు.

వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటి, వాటికి నీరు పోశారు. పాఠశాల ఆవరణలో జామ, నేరేడు, మామిడి తదితర రకాల 100 మొక్కలను విద్యార్థులు నాటారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందిస్తూ, అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని కుటుంబ సభ్యుడిలా భావించి సంరక్షిస్తే పచ్చని పాఠశాలలు, పచ్చని గ్రామాలు, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర, గ్రామ సర్పంచు ఊర్మిలమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, అటవీ శాఖ అధికారులు, నాగర్ కర్నూల్ ఎంపీడీవో చెన్నమ్మ , నగర్ కర్నూల్ ఎంఈఓ కురుమయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహనా చారి,అటవీ శాఖ అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందుకు రైల్వే లైన్ పునర్ధించాల్సిందే

### టిడిపి ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ

**ఇల్లందు/అక్షిత న్యూస్:** ఇల్లందుకి రైల్వేలైన్ పునరుద్ధించాలని దీక్ష చేస్తున్న కంచర్ల శ్రీనివాస్ కి సంఘీభావం ప్రకటించిన: ఇల్లందు టిడిపి నేతలు రైల్వే లైన్ పునర్ధరణ కోసం దీక్ష చేస్తున్న కంచర్ల శ్రీనివాస్ కి మద్దతుగా తెలుగుదేశం పార్టీ నేత ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో వెళ్లి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ,విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ బొగ్గుకు పుట్టినిల్లు అయిన ఇల్లందులో స్వతంత్రం పూర్వం నుండి ఆ రైలు నడిచేదని ఎంతో ఘనచి చరిత్ర కలిగిన ఇల్లందులో రైల్వే లైన్ ను పునర్ధించాల్సిన అవసరం ఉందని, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వంలో ఉన్నపుడు ఇల్లందు రైల్వే స్టేషన్ ని మూసివేయాలని ఆలోచన ఉండేది ఆనాడు వాజపేయి ప్రభుత్వంలో కేంద్ర మంత్రి అయిన సిన్హా ను టీడీపి ఎంపీ సముద్రాల వేణుగోపాల చారి1996 నుండి 2004 వరకు ఉండి ఆ ప్రతిపాదనను అడ్డుకోగలిగారని తర్వాత తెలుగుదేశం పార్టీ 2004లో ప్రభుత్వం పోయిన తర్వాత ఈ లైన్ ఆగిపోయిందని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై స్పందించి



వెంటనే రైల్వే లైన్ పునర్ధించాలని ఇల్లందు ప్రేక్ష ప్రజల పక్షాన నిలబడి ఓ మంచి అంశాన్ని ముందుకు



తీసుకువచ్చిన కంచర్ల శ్రీనివాస్ గారికి తెలుగుదేశం పార్టీ నుండి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఇల్లందు పరిరక్షణ కోసం వారు తీసుకునే ఏ నిర్ణయం తెలుగుదేశం పార్టీ భాగస్వామ్యం అవుతుందని ఈ రైల్వే లైన్ కోసం పట్టణ పరిసర ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు రావాలని సందర్భంగా వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌరిశెట్టి పురుషోత్తం,శ్యామ్ తీవరి,కారు నర్సన్న, మైపా బాలరాజు, వేమూరు సాల్మన్ రాజ్,కందిరవి,దగ్గు లింగయ్య,కోపల్లి రవి, గోగ్గల రాజేష్,అప్పల రాకేష్, రాజు, రహీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నడిగూడెం, అక్షిత న్యూస్:** తోటి ట్రాక్టర్ డ్రైవర్ మృతితో విషాదంలో ఉన్న కుటుంబానికి మిత్రులు అండగా నిలిచారు. నడిగూడెం మండలం రామాపురానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ నోసిన వీరబాబు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. దీంతో తోటి ట్రాక్టర్ డ్రైవర్లు కలిసి రూ.40 వేల ఆర్థిక సాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. వీరబాబు అకాలమరణం బాధాకరమని, రాబోయే రోజుల్లో కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు నేలమర్రి మల్లయ్య, తోటి డ్రైవర్లు సింగిరెడ్డి పుల్లారెడ్డి,శ్రీను వెంకన్న, ముల్లంగి పుల్లారెడ్డి, రామిరెడ్డి, అప్పిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నాగరాజు, నర్సిరెడ్డి, గురవయ్య, లోహిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ నిరసనపై అమిత్ షా రాజీనామా చేయాలి

### యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్‌కుమార్ డిమాండ్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం బలప్రయోగం చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బట్టే సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులపై జరిగిన ఘటనకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కోరారు. విద్యార్థులు, యువత హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం వారి ఆందోళనలను అణచివేసే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. భవిష్యత్తులో బీజేపీ ప్రభుత్వం ఇలాంటి ఘటనలకు పాల్పడితే రామన్నపేట యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, రుద్రాల విక్కీ సాయి, సుర్వి సతీష్, చిరబోయిన నవీన్, కామిటికారి సాయి వెంకట్, సుర్వి నవీన్, లెంకల ఉమేష్, వేణు, సుర్వి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలపై జీవన్‌రెడ్డి ఫిర్యాదు.!



**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల మున్సిపాలిటీ సర్వే నంబర్ 138లోని 20 గుంటల స్థలంలో యాజమాన్య హక్కులు లేకుండా తప్పుడు అనుమతులతో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ప్రజావాణిలో నోడల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. అధికారులు, కలెక్టర్‌కు లేఖలు రాసినా 10 నెలలు గడిచినా చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## పెంట్లవెల్లి - కొండూరు రోడ్డుకు మహర్దశ

**రూ.13.69 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు మంత్రుల శంకుస్థాపన**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజకవర్గం: పెంట్లవెల్లి నుంచి కొండూరు వరకు ఉన్న రహదారికి మహర్దశ కలిగింది. ఎన్నో ఏళ్లుగా గుంతలు, గతుకుల రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కొండూరు గ్రామ ప్రజల కష్టాలకు త్వరలో తెరపడనుంది. మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి, మరమ్మతు పనులు చేపడుతున్న నేపథ్యంలో పెంట్లవెల్లి నుంచి కొండూరు వరకు రూ. 13 కోట్ల 69 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం రాత్రి పెంట్లవెల్లి నమాజ్ కట్ట సమీపంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ నిర్వహించారు. ఈ రహదారి అభివృద్ధితో కొండూరు గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ఈ కార్యక్రమానికి కొండూరు గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ బైక్ ర్యాలీగా తరలి వచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, సర్పంచ్ కేతూరి ధర్మతేజ మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్, ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పాల్గొని మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం

**గ్రామ సర్పంచ్ వర్త్యవత్. బిచ్చాని**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** అమ్రాబాద్ మండల పరిధిలోని వటవర్లపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలోమొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించ బడినది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వర్త్యవత్. బిచ్చాని , గ్రామ కార్యదర్శి సాయిరాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిలాల్, ఉపాధ్యాయి నులు ఎస్.శ్రీలత, ఏ శ్రీవాణి . వెంకటపతి గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కేతావత్ రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది మల్లేష్,శంకర్ గార్లు, గ్రామస్తులు పాల్గొన్నారు

## వన మహోత్సవంలో నాటిన మొక్కలు తొలగింపు

**సాయి నగర్ ,కొత్తపల్లి గ్రామస్తులు తాసిల్దార్‌కు ఫిర్యాదు**



**భీమదేవరపల్లి, అక్షిత న్యూస్;** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని సాయి నగర్, కొత్తపల్లి గ్రామాలకు చెందిన పెద్దమ్మతల్లి ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటారు. ఎంపీడీవో వీరేశం, సాయి నగర్ సర్పంచ్ మేకల వెంకన్న, ఉప సర్పంచ్ నాయిని రవీందర్, కొత్తపల్లి సర్పంచ్ సిక ప్రదీప్, ఉప సర్పంచ్ బోడ రవి లతోపాటు అధికారులు, గ్రామస్తులు వన మహోత్సవంలో పాల్గొన్నారు. నాటిన కొద్దిసేపటికే పులి వెంకట్రాజం, కొట్టే శంకర్ రెడ్డి లు భూమి నాదంటూ మొక్కలను తొలగించారు. దీంతో సాయి నగర్, కొత్తపల్లి గ్రామస్తులు మొక్కలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ తాసిల్దార్ రాజేష్ కు, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# ఓటర్ల జాబితా సవరణలో తప్పులకు తావివ్వొద్దు

**ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి**

**ధ్రువపత్రాలను పరిశీలించి ఓటర్ల వివరాలను సరిచేయాలి**

**పెద్దముద్దునూరులో పోలింగ్ బూత్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నమోదైన అనామాలిస్, నో మ్యాపింగ్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన ఓటర్ల వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా సరిచేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం పెద్దముద్దునూరు మండల కేంద్రంలోని 179వ పోలింగ్ బూత్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి నమోదైన అనామాలిస్, నో మ్యాపింగ్ వివరాలపై బీఎల్ఓ జ్యోతిని అడిగి తెలుసుకున్నారు.



అనామాలిస్‌కు సంబంధించి మొత్తం 160 మందికి నోటీసులు వచ్చినట్లు బీఎల్ఓ వివరించారు. ఇందులో 120 మందికి ఇప్పటికే నోటీసులు అందజేసినట్లు, మిగిలిన 40 మందికి కూడా మంగళవారం సాయంత్రంలోగా నోటీసులు అందజేస్తామని, నో మ్యాపింగ్‌కు సంబంధించి మొత్తం ఏడుగురికి నోటీసులు రాగా, వారందరికీ నోటీసులు అందజేసినట్లు తెలిపారు..

అనంతరం హుస్సేన్ భాష అనే ఓటరుకు సంబంధించిన వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఆయన ఇద్దరు కుమార్తెల మధ్య వయస్సు తేడా తొమ్మిది నెలల కంటే తక్కువగా నమోదైన కారణంగా అనామాలిస్ కింద నోటీసు వచ్చినట్లు అధికారులు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, సంబంధిత ఓటరు తన వయస్సు, కుటుంబ సభ్యుల వివరాలకు సంబంధించిన జనన ధ్రువపత్రం లేదా ఎస్ఎస్‌సీ ధ్రువపత్రాన్ని బీఎల్ఓకు సమర్పించి, అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ప్రతి వ్యక్తికి సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటర్లు సమర్పించే ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయి పరిశీలన చేపట్టాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు సరిగ్గా నమోదయ్యేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

కలెక్టర్ వెంట డీఎఫ్ఓ రేవంత్ చంద్ర, ఆర్ఐ ఎం.డి. మాసూం, బీఎల్ఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు

**విజయవంతమైన ఏఐటీయూసీ 17వ మహాసభలు**

**మహాసభ నిర్ణయాలను ప్రకటించిన ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఆగస్టు 23 24 తేదీలలో సత్తుపల్లి పట్టణంలో ఏఐటియుసి 17వ జిల్లా మహాసభలు ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగాయని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు వెల్లడించారు.గిరి ప్రసాద్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్ తో కలిసి ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కుల లక్ష్యంగా భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలని శతాబ్ద కాలంగా పోరాటాలు త్యాగాలతో కార్మిక వర్గం సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మరలా పునరుద్ధరించాలన్నారు. కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడం లేదని కనీస వేతనం 26000 రూపాయలు అమలుకై పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గం పైనే ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం అంగన్వాడి లకు రు18000 వేతనం మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రు 10000 అమలు చేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో ఖమ్మం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమను ప్రోత్సహించి ఇండస్ట్రియల్ కారిడార్ను ఏర్పాటు చేయాలని ,ఖమ్మం జిల్లా కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ ను నిర్మించాలని సత్తుపల్లిలో ఆటోనగర్ ను ఏర్పాటు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల పొట్ట కొట్టే సెంట్రల్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తదితర తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని ఆయన వెల్లడించారు. ఈ మహాసభకు జిల్లా 21 మండలాల నుండి ఏఐటియుసి అనుబంధ రంగాలు సంఘాల నుండి 600 మంది కార్మిక ప్రతినిధులు హాజరయ్యారన్నారు.77 మందితో నూతన కౌన్సిల్ 21 మందితో ఆఫీస్ బేరర్స్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొనగా నూతన జిల్లా అధ్యక్షుడిగా రావి శివరామకృష్ణ ప్రధాన కార్యదర్శిగా తోట రామాంజనేయులు రెండవసారి ఎన్నికయ్యారు అన్నారు. వీరితోపాటు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా గాదె లక్ష్మీనారాయణ ఉప ప్రధాన కార్యదర్శిగా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన నిమ్మటూరి రామకృష్ణ కోశాధికారిగా ఏనుగు గాంధీ లను ఎన్నుకున్నారని తెలిపారు.ఎన్నికైన నూతన నాయకత్వం భవిష్యత్తులో కార్మిక వర్గ పోరాటాలను నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాదె లక్ష్మీనారాయణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావి శివరామకృష్ణ తోట రామాంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సీతామహాలక్ష్మి పగడాల మల్లేష్ గొడ్డు గొర్ల శ్రీను కోశాధికారి ఏనుగు గాంధీ జిల్లా కార్యదర్శిలు పెరబోయిన మోహన్ రావు నాకేరేకంటి కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనాన్ని కాపాడటం ద్వారా సమతుల్య వాతావరణం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమరి, అక్షిత ప్రతినిధి:** మొక్కలు నాటి సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సమతుల్య వాతావరణాన్ని నిర్మించవచ్చుని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి వనంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా భావితరాలకు సహజమైన సమతుల్య వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. చెట్ల ద్వారా మనకు కావలసిన సహజవాయువు, ఆరోగ్యకరమైన ఆహారం, ఆశ్రయం లభిస్తాయని, వర్షాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం రోజున 4 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, జిల్లాకు నిర్దేశించిన 41 లక్షల మొక్కల లక్ష్యాన్ని దాదాపు 80 శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించాలని, సమతుల్య వాతావరణ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు.అనంతరం మందమర్రి మండల కేంద్రంలోని ఆర్.కె. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారుల లక్కీ డ్రా కార్యక్రమానికి డి.సి.పి., మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాయలింగు, మండల తహసిల్దార్ సతీష్ కుమార్, ఇందిరమ్మ ఇండ్లు పి.డి. బన్సీలాల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, ఈ క్రమంలో పారదర్శకమైన కేటాయింపు కొరకు అర్హులైన లబ్ధిదారులకు లక్కీ డ్రా నిర్వహించి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకం చేపట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా లక్కీ డ్రా పద్ధతిన పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

## ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

## జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**గద్వాల అక్షిత న్యూస్:** మొక్కలను నాటడమే కాక పెరిగేలా సంరక్షిస్తేనే పర్యావరణ పరిరక్షణకు కృషి చేసినట్లని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. అటవీ శాఖ, గద్వాల మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని 18వ వార్డు పరిధిలోని వెంచర్ లొని 10 శాతం స్థలంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లాఎస్పీ అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు హాజరై మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణాన్ని కాపాడేందుకు భావితరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు.

అడవులు పెరగడం వలన ఉష్ణోగ్రతలు తగ్గిపోవడమే కాక వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, సర్వే ఏడి నూకరాజు, అటవీ శాఖ అధికారి పర్విజ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఎన్ సిపి జిల్లా సమన్వయకర్త శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది, ఎన్ సిపి, స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.






# కెమిస్ట్రీలో డేగల శాలినికి డాక్టరేట్

## చైనా, తైవాన్ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు

## పలువురి ప్రశంసలు



**భీమదేవరపల్లి, అక్షిత న్యూస్:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన డేగల శాలినికి హైదరాబాద్ బిట్స్ పిలానీ చే కెమిస్ట్రీ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. క్యాన్సర్ చికిత్స, జన్యు పంపిణీ, న్యూరో డిజైనరేటర్ వ్యాధుల చికిత్సకు ఉపయోగపడే నానో మెడిసిన్ అభివృద్ధి పై శాలిని పరిశోధనలు చేశారు. శాలిని పరిశోధనలో అంతర్జాతీయ జర్నల్స్ లో అత్యంత విలువైన 11 పరిశోధన పత్రాలతో పాటు, అధ్యయన పుస్తకాన్ని ప్రచురించారు. శాలిని హైదరాబాద్, ముంబై, కేరళ, గోవా, రాయపూర్, కర్ణాటక, చెన్నై లలో అంతర్జాతీయ సంస్థలు నిర్వహించిన సదస్సులలో పాల్గొన్నారు . టిప్ ఫెలోషిప్ ను అందుకొని తైవాన్ దేశంలో పరిశోధనలు చేశారు. ఉత్తమ పోస్టర్ ప్రజెంటేషన్, ఉత్తమ ఓరల్ ప్రజెంటేషన్ లలో అవార్డుతోపాటు, నగదు బహుమతి అందుకున్నారు. శాలిని ప్రతిభను గుర్తించిన చైనా, తైవాన్ దేశాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. శాలిని తల్లి సత్యవతి ఉపాధ్యాయురాలు, తండ్రి సారయ్య రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు , ప్రస్తుతం తెలంగాణ జేఏసీ భీమదేవరపల్లి మండల చైర్మన్ గా కొనసాగుతున్నారు.శాలిని తన ప్రతిభతో డాక్టరేట్ తీసుకొని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# పద్మనపల్లి గ్రామంలో పోచమ్మ బోనాలు

## గ్రామ సర్పంచ్ శంకర్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామంలో మంగళవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి ఒక బోనం కుండా తయారుచేసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి అంగరంగ వైభవంగా గ్రామంలో విధుల గుంట ర్యాలీగా బొడ్రాయి దగ్గరికి చేరుకొని అక్కడ ప్రదర్శన నిర్వహించి, అక్కడి నుండి పోచమ్మ గుడికి మహిళలు శిగంతో నిండుతూ ఎంతో ఉత్సాహంగా వెళ్లి పోచమ్మ దగ్గర ప్రదర్శన నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అక్కడ ప్రతి ఒక్కరు అమ్మవారికి మొక్కులు తీర్చుకొని గ్రామం సుఖశాంతులతో ఉండాలని, అందరం కలిసి వెలిసి ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడుపాటులు అందిస్తారని అమ్మవారికి సర్పంచ్ శంకర్ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవి, గ్రామ పెద్దలు మహిళలు యువకులు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కిష్టాపురంలో ఘనంగా 75వ వనమహోత్సవం

**అలంపూర్ అక్షిత న్యూస్, ఆగస్టు 25:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కిష్టాపురం గ్రామపంచాయతీలో 75వ వనమహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భర్త కుమ్మరి నరేష్, పంచాయతీ కార్యదర్శి సంయుక్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమ్మరి నరేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటినట్లు తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.




ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవికుమార్, టెక్నికల్ అసిస్టెంట్ దేవదాసు, కుమ్మరి ఉరుకుందు, ఘటన్నతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## ఇండో--నేపాల్ ఏరోస్కేట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో మియాపూర్ కెనరీ స్కూల్ విద్యార్థి ప్రతిభ..

### రెండు స్వర్ణ పతకాలు సాధించిన పాటిబండ్ల నవనీత్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** నేపాల్‌లోని పోఖరాలో ఆగస్టు 17 నుంచి 23, 2026 వరకు నిర్వహించిన తొలి ఇండో--నేపాల్ ఏరోస్కేట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో మియాపూర్ కెనరీ స్కూల్ విద్యార్థి పాటిబండ్ల నవనీత్ అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు సాధించాడు. ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలో నవనీత్ తన ప్రతిభ, నైపుణ్యం, పట్టుదలతో ఆకట్టుకున్నాడు. టీమ్ ఈవెంట్‌లో ఒక స్వర్ణ పతకంతో పాటు, వ్యక్తిగత విభాగంలో మరో స్వర్ణ పతకం సాధించి విశేష విజయాన్ని నమోదు చేశాడు. నవనీత్ సాధించిన ఈ ఘన విజయంపై మియాపూర్ కెనరీ స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ, అతని కృషి, క్రమశిక్షణ, పట్టుదలను అభినందించింది. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించింది. అతని వ్యక్తిగత కోచ్ ఖాదర్ బాషా, స్కూల్ కోచ్ మహేష్ కూడా నవనీత్‌ను అభినందిస్తూ, అతని క్రీడా ప్రస్థానం మరింత విజయవంతం కావాలని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ వేదికపై రెండు స్వర్ణ పతకాలు సాధించిన నవనీత్ విజయం అతని కుటుంబానికి, మియాపూర్ కెనరీ స్కూల్‌కు, కోచ్‌లకు, తెలుగు సమాజానికి గర్వకారణంగా నిలిచింది. యువ క్రీడాకారుడిగా అతను సాధించిన ఈ ఘనత, క్రీడల్లో రాణించాలనుకునే విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

## సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్




**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ గారు సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సానుకూలంగా విని, చట్టపరంగా సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నిబంధనల ప్రకారం నమోదు చేసి, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిరంతరం నిఘా ఉంచాలని, రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేసి దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. మహిళలు, బాలల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. బీట్ వ్యవస్థను పటిష్టం చేసి గ్రామాల్లో నిరంతరం పర్యటించాలని, డయల్-112 ద్వారా వచ్చే సమాచారంపై వెంటనే స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులు, కేసు డైరీలు, ఇతర రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్పీ గారు ఆదేశించారు. ఇట్టి తనిఖీ లో డీఎస్పీ శ్రీనివాస్, నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

### పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### అటవీ శాఖ ఆద్వర్యంలో గంభీరావుపేట మండలం గోరంటాలలో వన మహోత్సవం

### మెగా ప్లాంటేషన్ లో భాగంగా 50 వేల మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. అటవీ శాఖ ఆద్వర్యంలో గంభీరావుపేట మండలం గోరంటాలలో మంగళవారం వనమహోత్సవం కింద మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అడవులను అందరూ సంరక్షించాలని పిలుపు నిచ్చారు. దీంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని తెలిపారు. అడవులతోనే వర్షాలు కురుస్తాయని వివరించారు. అటవీ విస్తీర్ణం తగ్గడంతో వన్యప్రాణులు, పక్షుల మనుగడకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వన్యప్రాణులు ఇండ్లలోకి వస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. ఎల్ నినో ప్రభావంతోవర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వివరించారు. జిల్లా మొత్తం లక్ష్యం 8,65,200 కాగా, 6,89, 212 మొక్కలు నాటి.. 79.66 శాతం లక్ష్యం పూర్తిచేశామనివెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగారెండుమున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటికి మూడు నుంచి ఐదు మొక్కలు పంపిణీ చేస్తామని, అందరూ నాటి సంరక్షించాలని పిలుపు నిచ్చారు. మునగ మొక్కలు నాటాలని, దీంతో ఆరోగ్య పరంగా ఎన్నో లాభాలు ఉన్నాయని వివరించారు. ప్రతి ఇంటికి ఇచ్చిన తడి, పొడి చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి నుంచే చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు వాడటంతో పర్యావరణ ఇబ్బందులు వస్తున్నాయని, అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మార్కెట్, షాపుకి వెళ్లినప్పుడు బట్ట సంచితో వెళ్లాలని తెలిపారు. ప్రతి ఇంట్లో, అన్ని ఫంక్షన్లలో స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమురిశెట్టి విజయ, సర్పంచ్ లతిక, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిపై కర్కశత్వం

### ఆర్యభట్ట స్కూల్ వార్డెన్, యాజమాన్యంపై కేసు

### తండ్రి ఫిర్యాదుతో పోలీసుల చర్యలు

### ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హిమాంశు




**తొర్రూర్ అక్షిత న్యూస్:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్యభట్ట స్కూల్ విద్యార్థి పట్ల పాఠశాల వార్డెన్, యాజమాన్యం కర్కశంగా వ్యవహరించినట్లు వచ్చిన ఆరోపణలపై పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థి తండ్రి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్యభట్ట పాఠశాల వార్డెన్, యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థి హిమాంశు పట్ల పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనపై అతని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడి పట్ల పాఠశాల సిబ్బంది, యాజమాన్యం వ్యవహరించిన తీరుపై ఫిర్యాదులో పలు అంశాలను పేర్కొన్నట్లు సమాచారం. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు అందులోని ఆరోపణల ఆధారంగా కేసు నమోదు చేసి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు.

**ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ:** ఘటన అనంతరం విద్యార్థి హిమాంశు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యుల పర్యవేక్షణలో అతని ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్నారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి, చికిత్సకు సంబంధించిన వివరాలను పోలీసులు కూడా తెలుసుకుంటున్నట్లు సమాచారం.

**సమగ్ర దర్యాప్తు:** ఈ ఘటనకు అసలు కారణాలు ఏమిటి...? విద్యార్థిపై ఎలాంటి పరిస్థితుల్లో కర్కశత్వం ప్రదర్శించారనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో అక్కడ ఉన్న వ్యక్తులు, పాఠశాల సిబ్బంది తదితరుల నుంచి వివరాలు సేకరించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. అవసరమైన ఆధారాలు, వాంగ్మూలాలను నమోదు చేసి కేసు దర్యాప్తును ముందుకు తీసుకెళ్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు దర్యాప్తులో నిర్ధారణ కావాల్సి ఉందని, అన్ని కోణాల్లో విచారణ జరిపిన అనంతరం బాధ్యుల పాత్రపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత ఆధారాల ఆధారంగా చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు..

## డీలర్ల అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** రేషన్ డీలర్ల అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ఆర్డిఓ ఎస్. రమణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో రేషన్ డీలర్లు కొత్తగా పెళ్లయిన, చనిపోయిన వ్యక్తులను నెల రోజులు కాక ముందే వారి పేర్లను తొలగిస్తున్నట్టుగా కార్డుదారుకు చెబుతున్నారు కానీ డీలర్లు ప్రభుత్వం దగ్గర నుండి వారి పేరు మీద రేషన్లు తీసుకొని డీలర్లు సొంతానికి ఉపయోగించుకుంటున్నారని న్నారు ఒక్కొక్క డీలర్ దగ్గర అక్రమంగా 30 నుండి 50 పేర్లు వరకు వారి లిస్టులో ఉన్నాయని కానీ సంవత్సరాల తరబడి వారి పేర్లను తొలగించకుండా రేషన్ బియ్యాన్ని స్వాహా చేస్తున్నారని వారన్నారు కానీ ఇట్టి విషయాన్ని ప్రభుత్వ అధికారులు కానీ ఎవరికి తెలియదని వారన్నారు వీటన్నిటిని పొందాల్సిన చేసి ప్రజాప్రతినిధిగా గ్రామ సర్పంచ్లను ప్రభుత్వ అధికారులుగా గ్రామ కార్యదర్శులను అంగన్వాడీ టీచర్లను ఆశా వర్కర్లను వీరితో పాటు మేధా వర్గాన్ని వీరందరితో ప్రతి నెల రీసర్వే చేసి ఎంత రేషన్ వస్తుంది ఎంత రేషన్ ప్రజలకు ఇస్తున్నారు మిగిలింది ఎంత అనే విషయాలు ప్రభుత్వానికి లెక్క చెప్పవలసిన అవసరం వీరి మీద ఉంటుందని కానీ ప్రస్తుతం ఎవరు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించిన ఇప్పుడు వచ్చే 3 నెలల రేషన్ పేరు మీద ఒక్కొక్క డీలర్ వద్ద 5 నుండి 10 క్వింటాల వరకు బియ్యం నిల్వలు ఉంటాయని సిపిఐ భావిస్తుందని వారన్నారు బియ్యం తీసుకునే కార్డుదారులు అక్రమ దందాల పాల్పడు రేషన్ డీలర్ దగ్గరికి పోతే వారిని ఒక బానిస లెక్క చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు 60 సంవత్సరాలు దాటిన తర్వాత రిటైర్మెంట్ ఇస్తున్నారు, కానీ 45 సంవత్సరాల నుండి డీలర్లకు రిటైర్మెంట్ లేకుండా వారు రేషన్ దందా నడిపిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆలోచించి డిగ్రీలు పుచ్చుకున్న నిరుద్యోగులు చాలామంది యువతి, యువకులున్నారు రేషన్ డీలర్లను చదువుకున్న యువతీ యువకులకు అప్పజెప్పాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మిర్యాలగూడ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, మండల సమితి సభ్యులు సాలె జగన్, గువ్వల మట్టయ్య, మహిళా సమాఖ్య నాయకులు దాసర్ల దుర్గమ్మ, ఎస్కే షమీం పాల్గొన్నారు.